ప్రజాశక్తి
గురువారం 23 మే 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఇళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

విస్తృతంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

- ఇళ్లు, వాహనాలు తనిఖీ
- పోలీసుల అదుపులో పలువురు పాత నేరస్తులు

ప్రజాశక్తి - విజయవాడ

జిల్లాలో విస్తతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, ఫుట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు జరిగాయి. నందిగామ డివిఆర్‌కాలనీ, మైలవరం దేవుని చెరువు, తిరువూరు సుందరయ్య కాలనీ ప్రాంతాల్లో 1100 ఇళ్లను తనిఖీ చేశారు. 8 వేల మంది వివరాలు సేకరించారు. 72 మంది అనుమానితులను ఐరిష్ ద్వారా పరిశీలించి పాత కేసులు ఉన్న ఆరుగురిని గుర్తించారు. అలాగే 220 మోటారు సైకిళ్లను చెక్ చేసి 61 మోటారు సైకిల్‌లను, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలోని 142 లాడ్జిలను, 61 డార్మెటరీలను, కళ్యాణ మండపాలను తనిఖీ చేశారు. 17 ప్రదేశాలలో ఫ్లాగ్, రూట్ మార్చ్, ఫుట్‌పెట్రోలింగ్ నిర్వహించారు. అనుమానితులు అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే 17 మందిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేశారు. అక్రమంగా నిల్వ

(మిగతా 2లో)

వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

పామాయిల్ సాగుపై ఆసక్తి

- మొక్కల కోసం భారీగా దరఖాస్తులు
- ఏటా పెరుగుతున్న విస్తీర్ణం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని పామాయిల్ సాగు చేసి తమ కష్టాల నుంచి గట్టెక్కాలనుకుంటున్నారు. అందుకే దాని సాగుపై మొగ్గు చూపుతున్నారు. మెట్ట ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన ఈపంట సాగును గతంలో చెరుకు సాగయిన ప్రాంతాలకు విస్తరిస్తున్నారు. ఏడాది కాలంలో జిల్లాలో 698 మంది రైతులు 2,132.45 ఎకరాల్లో పామాయిల్ సాగు చేయడానికి మొక్కలు కోసం ఉద్యానవనశాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఎకరాకు 57 మొక్కల చొప్పున ఈ మొత్తం విస్తీర్ణంలో పామాయిల్ సాగుకు లక్షా 21 వేల 550 మొక్కలు అవసరం కాగా 94,439 మొక్కలు అందించారు. 1,656.82 ఎకరాల్లో రైతులు మొక్కలు నాటారు. మరో 475.63 ఎకరాల్లో సాగుకుగాను 94,439 మొక్కలు సరఫరా చేయాల్సి ఉంది.

పామాయిల్ సాగుపై ఆసక్తి ఎందుకంటే ?

జిల్లాలో పండే ఇతర పంటలకు మార్కెట్‌లో కనీస మద్దతు ధర దొరక్క, ప్రకృతి వైపరీత్యాలతో వివిధ పంటలు సాగు చేసిన రైతులు తరుచూ నష్టపోతున్నారు. వరి, చెరకు పంటలు సాగు చేసిన రైతులు, మామిడి తోటలు వేసిన రైతులు అప్పులపాలవుతున్నారు. ఈక్రమంలోనే ఉద్యానవనశాఖకు దరఖాస్తు చేసుకున్న రైతులకు పామాయిల్ సాగుకు అవసరమైన మొక్కలను వంట నూనెల కంపెనీలు ఉచితంగా ఇస్తున్నాయి. ప్రభుత్వాలు సైతం పామాయిల్ తోటలో గెలలు అందుబాటులోకి వచ్చే వరకు ఎకరాకు రూ.2,100 చొప్పున నాలుగేళ్ళపాటు అంతర్ సేద్యానికి రైతులకు అందిస్తున్నాయి. పామాయిల్ తోటల్లో నాలుగేళ్లపాటు అంతర్ పంటలను అపరాలు, కోకో వంటివి సాగు చేసుకునే అవకాశం ఉంటుంది. కరోనా తర్వాత కాలంలో వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగాయి. పామాయిల్ మార్కెట్ తరుచూ హెచ్చుతగ్గులకు గురవుతున్నా...పెట్టుబడి వ్యయం తక్కువగా ఉండటంతో అంతర్ పంటల ద్వారా నష్టపడకుండా బయటపడవచ్చని రైతులు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు.

మూడేళ్లలో ఏడు వేల ఎకరాలకుపైగా విస్తరణ

పామాయిల్ పంట గతంలో జిల్లాలోని మెట్ట ప్రాంతాలకే పరిమితమైంది. బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం మండలాల్లోనే ఎక్కువగా పంటను సాగు చేశారు. గతంలో చెరుకు పంట సాగు చేసిన నీరు నిల్వని నల్లరేగడి భూముల్లోనూ పామాయిల్ సాగు చేస్తున్నారు. గత మూడేళ్లుగా కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు, తోట్లవల్లూరు తదితర మండలాలకు సాగు విస్తరించారు. సముద్ర తీరానికి దగ్గరగా ఉండి, తరచూ తుపాను ప్రభావానికి గురవుతున్న దివి తాలూకాలోనూ పంట సాగుకు అనుకూలతలపై పరిశీలన జరుగుతోంది. ఈ క్రమంలోనే మూడేళ్ల క్రితం వరకు 8 వేల ఎకరాల్లోనే విస్తరించి ఉన్న పామాయిల్ తోటలు మూడేళ్ళ కాలంలో మరో 7,019 ఎకరాల్లో పామాయిల్ సాగు చేశారు. అంటే 15,019.28 ఎకరాలకు పంట సాగు పెరిగింది.

అర్థరాత్రి అపార్టుమెంట్లోకి చొరబడి

ఇద్దరు యువకులపై మూకుమ్మడి దాడి

- కార్లలో తీసుకెళ్లి రాత్రంతా తిప్పి రైల్వేట్రాక్ వద్ద పడేసిన వైనం

ప్రజాశక్తి - గన్నవరం

ఓ అపార్ట్మెంట్లోని ఫ్లాట్ తలుపులు పగల కొట్టి అందులో నిద్రిస్తున్న ఇద్దరు యువకులపై ఐదుగురు యువకులు కర్రలతో దాడిచేసి కొట్టిన సంఘటన గన్నవరం మండలం మర్లపాలెంలో రెండు రోజుల క్రితం జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... గన్నవరం మండలం మర్లపాలెం శివారులో జరిగిన ఈ ఘటనపై బుధవారం గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. సారంపాటి వెంకట సాయికుమార్ మర్లపాలెం శివారు మాధవ హైట్స్ అపార్ట్మెంట్లోని ఓ ఫ్లాట్లో నివసిస్తున్నాడు. ఈనెల 19వ తేదీ అర్థరాత్రి 12 గంటలకు సాయికుమార్, అతని స్నేహితుడు శ్రీరామ్ ఆ ఫ్లాట్లో నిద్రిస్తుండగా తలుపులు కొట్టిన శబ్దం వచ్చింది. కొద్దిసేపటి తర్వాత మర్లపాలెంకు చెందిన

(మిగతా 2లో)

దాడికి గురైన సాయికుమార్

రూ.20 కోట్లకు స్క్రాప్ వ్యాపారి కుచ్చుటోపీ

- అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి వసూలు
- ఏసిపిని ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఓ స్క్రాప్ వ్యాపారి పలువురిని నమ్మించి రూ.20 కోట్లకుపైగా కుచ్చుటోపీ పెట్టిన సంఘటన బుధవారం వెలుగు చూసింది. పెట్టుబడికి కొంత డబ్బులు తగ్గాయని, మీరు సర్దుబాటు చేస్తే స్క్రాప్ కొనుగోలు చేసి వెంటనే అమ్మితే భారీగా లాభాలు వస్తాయని, అసలు వెంటనే చెల్లించడంతోపాటు లాభాల్లో వాటా ఇస్తానని నమ్మించి మోసగించడంతో బాధితులు లబోదిబోమంటూ బుధవారం పోలీసులను ఆశ్రయించారు. బాధితుల కథనం ప్రకారం... మహ్మద్ అబ్దుల్ ఫహీమ్ అనే వ్యక్తి మూడేళ్ల క్రితం వరకు విజయవాడ వన్‌టౌన్ వించిపేటలో నివాసం ఉండేవాడు. మూడేళ్ల నుంచి గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం నులకపేటలో ఉంటూ ఫహీమ్ ట్రేడర్స్ పేరుతో తన మామ ఇక్బాల్‌తో కలిసి స్క్రాప్ వ్యాపారం చేస్తున్నట్లు చెప్పేవాడు. ట్రేడ్ లైసెన్స్, ఇతర డాక్యుమెంట్లు చూపించాడు. వ్యాపారంలో పెట్టుబడి కోసం కొంత డబ్బులు తగ్గాయని, సర్దుబాటు చేస్తే సరుకు కొనుగోలు చేసి వెంటనే తిరిగి అసలుతోపాటు లాభాల్లో కూడా వాటా ఇస్తానని నమ్మించాడు. ఈ క్రమంలో విజయవాడ వించిపేటకు చెందిన మహ్మద్ అక్బర్ ఇమ్రాన్ 2020లో కొంత డబ్బులు ఇచ్చాడు. ఆయనకు తిరిగి రెండు విడతల్లో రూ.4 లక్షలు ఇచ్చి ఇది లాభమని ఫహీమ్ చెప్పాడు. దీంతో నమ్మకం కలిగిన ఇమ్రాన్ 2020 నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.80 లక్షలు ఇచ్చాడు. ఇటీవల ఓ ప్రైవేట్ సంస్థ స్క్రాప్ టెండర్ రూ.7 కోట్లకు తమ సంస్థకు వచ్చిందని, పెట్టుబడికి కొంత డబ్బులు కావాలని ఫహీమ్ మళ్లీ నమ్మబలికాడు. దీంతో ఇమ్రాన్ తనకు తెలిసినవారి వద్ద అప్పులు చేసి ఫిబ్రవరి 8న రూ.9.2 లక్షలు, రూ.9.7 లక్షలు, రూ.10 లక్షలను ఆన్‌లైన్ ద్వారా ఫహీమ్ ఖాతాకు పంపాడు. అయితే, అప్పటి నుంచి ఫహీమ్ టెండర్ గురించి, డబ్బుల గురించి ప్రస్తావించకపోవడంతో అక్బర్ ఇమ్రాన్ నిలదీశాడు. దీంతో అతని సెల్‌ఫోన్‌కు ఓ ప్రైవేట్ సంస్థ నుంచి ఫహీమ్ ట్రేడర్స్‌కు రూ.7 కోట్ల స్క్రాప్ టెండర్ ఖరారైనట్లు ఒక లేఖను, రూ.7 కోట్లకు తీసిన డిడిని పంపాడు. ఆ తర్వాత అతని నుంచి సమాధానం లేకపోవడంతో అనుమానం వచ్చి ఈనెల 15న ఫహీమ్ ఇంటికి వెళ్లాడు. పది రోజులుగా ఇంటికి రావడం లేదని కుటుంబ

(మిగతా 2లో)

వెస్ట్ ఏసిపి కార్యాలయం వద్ద బాధితులు

బెంజిసర్కిల్ నుండి డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చండి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారి బెంజ్‌సర్కిల్ నుండి ఆటోనగర్ మార్గంలో డ్రెయినేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లో ఎన్‌హెచ్‌ఎఐ, నగరపాలక సంస్థ, రెవెన్యూ అధికారులతో ఆయన తన ఛాంబర్‌లో జాతీయ రహదారి డ్రెయినేజీ సమస్యపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 65లో బెంజ్‌సర్కిల్ నుండి ఆటోనగర్ మార్గంలో సరైన డ్రెయినేజీ లేకపోవడం వలన రెండు కిలోమీటర్ల వరకు సుమారు 4 నుండి 5 ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండి వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు జాతీయ రహదారిపై నిల్వ ఉండి నగరం గుండా పోయే వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్న సందర్భాలు అనేకం జరిగాయన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎన్‌హెచ్‌ఎఐ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ రెడ్డి, విజయవాడ ఆర్‌డివో సిహెచ్ భవాని శంకర్, నగరపాలక సంస్థ ఇఇ చంద్రశేఖర్, సిటీప్లానర్ జూబిన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవనం పైనుండి పడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఓ ఇంటి వద్ద పనులకు వెళ్ళిన కార్మికుడు పిట్టగోడ పగలకొడుతూ ప్రమాదవశాత్తూ కాలు జారి కింద పడి మృతిచెందిన సంఘటనపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.... సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి అడ్డ రోడ్డు సింహాద్రి ప్రాంతంలో నివాసముంటున్న అరిగళ్ళ శ్రీనివాసరావు (45) ఇసుక మోత కూలీగా పనిచేస్తుంటాడు. నాలుగు రోజులుగా బ్రాహ్మణ వీధి, గర్రె వారి ప్రాంతంలో మరుపిళ్ళ యల్లాజీ ఇంటి వద్ద పనికి శ్రీనివాసరావు వెళ్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం యల్లాజీ ఇంటి ఫస్ట్ ఫ్లోర్ పిట్టగోడ పగలగొడుతూ ప్రమాదవశాత్తూ కాలుజారి కింద పడిపోయాడు. విషయం తెలుసుకున్న భార్య సీతమ్మ వెంటనే సంఘటన స్థలానికి చెల్లి చుట్టుపక్కల వారి సహాయంతో 108 అంబులెన్సులో ప్రభుత్వాస్పత్రికి తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ కార్మికుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య సీతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

వసతిగృహంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : పాయకాపురంలోని ఎల్‌బిఎస్ నగర్‌లో ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల బాలుర వసతి గహంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు (బాలురు) శారీరక, బధిర, ధృష్టి లోపం కలిగి 3వ తరగతి నుండి పిజి వరకు చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ వసతి గహంలో విద్యార్థులకు దుస్తులు, భోజనం, వసతి, నోటు పుస్తకాలు, బెడ్డింగ్ మెటీరియల్, సౌందర్య పోషణ ఖర్చులు ఉచితంగా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అందజేస్తారు. అలాగే నర్సింగ్ సేవలను కూడా అందజేస్తారు. దరఖాస్తుదారులు ఇతర వివరాల కోసం ఎన్.నాగస్వర్ణ, వార్డెన్ గ్రేడ్-1, ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల బాలుర వసతి గహం, ఎల్‌బిఎస్‌నగర్, పాయకాపురం, విజయవాడ, సెల్ 9618972097లో సంప్రదించవచ్చు.

32 మందికి జైలు, జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ

మద్యం సేవించి వాహనాలు నడిపిన 32 మందికి న్యాయమూర్తి జైలు, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. విజయవాడలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి.రామకష్ణ ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాల్లో మద్యం సేవించి వాహణాలు నడిపిన చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బుధవారం 3వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 32 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను సంబంధిత రైల్వే కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆర్.వి.శర్మ ఏడుగురికి ఒక్కొక్కరికి మూడు రోజులపాటు జైలు శిక్ష, మిగిలిన 25 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

CHANGE OF NAME

I, **ANUPAMA VEMULAPALLI(old name)**Residing of D.No. 29-28-46,Dasari Vari Street, Suryaraopet, Vijayawada,NTR District,A.P-520002.My Name has been changed to **TATINENI ANUPAMA (new name)**. Hereafter my name is known as **TATINENI ANUPAMA.**

CHANGE OF NAME

I,SRIMANI VALLABHANENI(old name) Residing of D.No.8/345-603,Sri Ramjis Arcade,Santhi Nagar,Gudivada,Krishna District,A.P-521301. My Name has been changed to **VALLABHANENI SREEMANI (new name)**. Hereafter my name is known as **VALLABHANENI SREEMANI.**

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT :: HYDERABAD

O.S. No. 4629 of 2023

Between:
Union Bank of India
[A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff

AND

Sri.Ch.V.S.N.Raju
...Defendants

To
Sri.Ch.V.S.N.Raju, S/o.Trinadharaju, Aged about 40 Years, Occ: Employee, R/o.H.No.6-16, Flat No.102, Tirumala Residency, Prasadampadu, Vijayawada, Krishna Dist, A.P-521108.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.2,37,028-73**ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 06-06-2024.

In case of your failure to attend before the Court on **06-06-2024** at **10-30** A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T. BHAGYA RAJU
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
జి.డబ్ల్యు.ఓ.పి. నెం. 79/2023
(మైనర్లు అయిన దేవనబోయిన వరుణ్‌శ్రీసాయి a/a 16 సం॥లు మరియు దేవనబోయిన సంజన a/a 14 సం॥లు సంబంధించిన విషయం)

బిట్వీన్ :
దేవనబోయిన వెంకట లక్ష్మి .... పిటీషనర్
మరియు
నిల్ .... రెస్పాండెంట్స్

పై నెంబరు ఓ.పి.లో పిటీషనర్ మైనర్లు అయిన దేవనబోయిన వరుణ్ శ్రీసాయి మరియు దేవనబోయిన సంజనలకు సంబంధించి తనను గార్డియన్‌గా నియమించి మరియు పిటీషన్ షెడ్యూల్ ఆస్తిని మైనర్లు తరపున అమ్ముటకు పై నెంబరు పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవ్వరికైనా పిటీషనర్ దాఖలు చేసిన పిటీషన్‌పై అభ్యంతరములు వున్న యెడల ది. 27-06-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు పరోక్షంగా నిర్ణయం తీసుకొనగలరు.

పిటీషన్ దాఖలా ఆస్థి వివరములు : కృష్ణాజిల్లా, మచిలీపట్నం స॥ రి॥ వారి యిలాకా, మచిలీపట్నం, బందరుకోట, డోర్ నెం. 32/18 నందు గల చ॥గ॥ 167ల లోని టిన్‌షీట్ షెడ్‌కు హద్దులు. తూర్పు : రోడ్డు, దక్షిణం: దేవనబోయిన శ్రీనివాసరావు, పడమర : జంగం తాతయ్య, ఉత్తరం : గుండు రమేష్.

మచిలీపట్నం. **సోడిశెట్టి బాలాజీరావు**
ది.21-05-2024 **పిటీషనర్ తరపున న్యాయవాది.**

మొదటిపేజీ తరువాయి

రూ.20 కోట్లకు స్క్రాప్ వ్యాపారి కుచ్చుటోపీ

సభ్యులు చెప్పారు. దీంతో ఆందోళనకు గురైన ఇమ్రాన్ అతని కోసం ఎంతగాలించినా ప్రయోజనం లేకపోయింది. అదే సమయంలో ఫహీమ్ కనిపించడం లేదనే విషయం అతని స్నేహితులకు తెలియడంతో వారు కూడా బయటకు వచ్చి తాము పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చామని చెబుతున్నారు. ఇమ్రాన్ తరహాలోనే విజయవాడకు చెందిన ఎస్‌కే ఇబ్రహీం ఖలీల్, షేక్ ఇర్షాద్, షేక్ అబ్దుల్ హమీద్ పాషా, షఫీ ఉల్లా ఖాన్, అస్గర్ హేస్సేన్, పఠాన్ బాజీ, అబ్దుల్ రషీద్, షేక్ ఖాజా, అబ్దుల్ రహిమాన్, షబ్బార్, మరికొంతమందికి కూడా చెప్పి వారి నుంచి కూడా ఫహీమ్ రూ.20 కోట్లకు పైగా వసూలు చేసి ముఖం చాటేసినట్లు సమాచారం. దీంతో బాధితులంతా తమకు న్యాయం చేయాలని వెస్ట్ ఎసిపి మురళీ కృష్ణా రెడ్డిని ఆశ్రయించారు. తమవద్ద ఉన్న ఆధారాలతో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎసిపి సూచించినట్లు తెలిసింది.

ఇద్దరు యువకులపై మూకుమ్మడి దాడి

ఐదుగురు యువకులు తలుపులు బద్దలుకొట్టుకుని లోపలికి వచ్చారు. సాయికుమార్, శ్రీరామ్‌పై కర్రలతో దాడిచేసి రోడ్డు పైకి తీసుకెళ్లారు. అక్కడ మరో పది మంది వ్యక్తులతో కలిసి సాయికుమార్‌ను, శ్రీరామ్‌ను వేర్వేరు కార్లలో ఎక్కించి నూజివీడు, హనుమాన్‌జంక్షన్, పెదపాడువైపు రాత్రంతా తిప్పి ఉదయం మర్లపాలెం సమీపంలోని రైల్వేట్రాక్ వద్దకు తీసుకొచ్చారు. అక్కడ సాయికుమార్‌ను తీవ్రంగా కొట్టడంతో పాటు అతని చేతులు కట్టివేసి రైల్వేట్రాక్‌పై పడేసి హత్య చేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో సాయికుమార్‌ను వెదుక్కుంటూ అతని స్నేహితులు అక్కడికి చేరుకుని కేకలు వేశారు. సాయికుమార్ జేబులో ఉన్న రూ.17,200 లాక్కుని సదరు యువకులు పరారయ్యారు. ఈ ఘటనపై సాయికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనపై దాడిచేసిన వారిలో ఫణి రెడ్డి, పౌలూరి వంశీకష్ణ, కంభంపాటి దేవేంద్ర, కంభంపాటి బాలనరేష్, దేవినేని హర్షచౌదరి, శౌంఠి సురేష్, కన్నా కార్తీక్, బాబీ, కంఠమనేని అరుణకుమార్, మరి కొంత మంది ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. గతంలో తమని కొట్టిస్తార్రా.. నీ సంగతి తేలుస్తాం అంటూ హెచ్చరించారని, చంపుతామని బెదిరించారని సాయికుమార్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు యువకులపై దాడి ఘటనలకు సంబంధించి అపార్ట్మెంట్లోని సీసీ కెమెరాల పుటేజ్లను కూడా పోలీసులు సేకరించారు. సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతోంది.

విస్తృతంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

ఉంచిన రూ.30 వేల విలువైన సుమారు 35 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన రూ.26 వేల విలువైన మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి మందుగుండు సామాగ్రి విక్రయించిన షాపుపై చర్యలు తీసుకున్నారు. షాపు యజమానులకు, ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

సవరణ

నా క్లయింట్ ఎన్.టి.ఆర్‌జిల్లా, విజయవాడ, కృష్ణలంక వాస్తవ్యులు జన్ను శంకర్, తండ్రి (లేటు) సాంబయ్య కుటుంబ సభ్యులకు సంబంధించిన డాక్యుమెంట్స్ మిస్సింగ్ ప్రకటన ది. 21-5-2024వ తేదీ ప్రచురితమైనది. అందులో చ.గ. 2201.07 అని తప్పుగా ప్రచురితమైనది. దానిని 221.07 చ.గ.లుగా చదువుకోగలరు.

కొత్తపల్లి రామకృష్ణ, అడ్వకేట్,
డోర్ నెంబర్.18.1.27, గుడి వీధి,
మ్యాంగో మార్కెట్, కేదారేశ్వరపేట,
విజయవాడ. 520 003
సెల్ : 70758 83366

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కమ్ స్పెషల్ ఆఫీసర్ (ఏ.పి.టి యాక్ట్), ఉయ్యూరు వారి కోర్టు నందు
ఏ.టి.సి.నెం.1/2021

బిట్వీన్:
నందేటి ఎలియాజర్, తండ్రి. నాగేశ్వరరావు, చాగంటిపాడు, కృష్ణాజిల్లా. .... పిటీషనర్
మరియు
1). కల్లం శ్రీనివాస రెడ్డి
2). కొణతం సువర్చలాదేవి .... రెస్పాండెంట్లు

టు, రెండవ రెస్పాండెంట్:
శ్రీమతి కొణతం సువర్చలాదేవి, భర్త. బాబా మురళి, డోర్ నెం.39-4-19, అబ్దుల్ కరీం వీధి, లబ్బీపేట, విజయవాడ-520010.

పై నెంబరు కేసులో, పై కేసును పునరుద్ధరించ వలసినదిగా గాను దాఖలు చేయబడిన పిటీషన్, ఐ.ఏ.నెం.1157/2023, 2వ రెస్పాండెంట్ నోటీసు నిమిత్తము ది.26-06-2024 ఉదయం గం. 10.30 ని.లకు వాయిదా అయివున్నది. కాబట్టి 2వ రెస్పాండెంట్ ది.26-06-2024 ఉదయం గం.10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, లేక తన అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు అయి తన ఆక్షేపణలు ఏవైనా ఉన్నచో తెలుపుకోవచ్చును. లేనియెడల పై పిటీషన్‌ను తన పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

/// శ్రీ కోర్టు వారి అనుమతితో ///

వాయిదా తేది: 26-06-2024

కె.యమ్.యస్. శాస్త్రి, అడ్వకేట్
పెద్దిభొట్ల వారి వీధి, గవర్నరుపేట,
విజయవాడ-520 002.

విజయవాడ ది.18-05-2024

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD

O.S. No, 4581 of 2023

Between:
Union Bank of India
[A Govt. of India undertaking]
(Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff

AND

Sri.Bandi Ravi and another
...Defendants

To
1). Sri.Bandi Ravi, S/o.Not Known, Aged about 46 Years, Occ: Business,
2). Smt.B.Vijaya Lakshmi, W/o.Bandi Ravi, Aged about 46 years, Occ:Business, R/o. Flat No.337, Netaji Road, Ayyappa Nagar, Vijayawada, A.P-500007.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs 2,18,867-84**ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 06-06-2024.

In case of your failure to attend before the Court on **06-06-2024 at 10-30** A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T. BHAGYA RAJU
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT :: HYDERABAD

O.S. No. 5726 of 2023

Between:
Union Bank of India
[A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, Rep.by its Sr.Manager(Law)& Authorized Officer,
...Plaintiff

AND

Sri.T.Naveen Kumar and another
...Defendants

To,
1). Sri.T.Naveen Kumar, S/o.T.Prasad, Aged about 45 Years, Occ: Business,
2). Smt.T.Divya, W/o.T.Naveen Kumar, Aged about 40 years, Occ:Business, (Both R/o. H.No.8/83, Sirampuram, Gudivada, Krishna Dist, A.P.- 521301.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.2,67,114-54 ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 07-06-2024.

In case of your failure to attend before the Court on 07-06-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T. BHAGYA RAJU
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డిఎస్‌పి

అవనిగడ్డలో మాట్లాడుతున్న డిఎస్పి మురళీధర్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజక వర్గంలో 144 అమల్లో ఉందని, అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి మురళీధర్ హెచ్చరించారు బుధవారం అవనిగడ్డ పోలీస్ స్టేషన్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి ఆదేశానుసారం ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం గొడవలు సష్టించటం లాంటివి చేసే వారి పైన కూడా చర్యలు చేపడతామన్నారు. యువత ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసి శబ్దం చేస్తూ రెచ్చగొట్టే విధంగా వాహనాలు నడిపే వారి పైన కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా డీజే సౌండ్ సిస్టం బాణసంచాలు కాల్చడం లాంటివి నిషేధమన్నారు. గ్రామాలలో కూడా ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన గొడవలు సష్టించే విధంగా ప్రవర్తించిన ముందుగా పోలీసు వారికి సమాచారం అందించాలని అలా అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాలలో రౌడీ షీటర్లను గుర్తించి గొడవలకు కారణమయ్యే వారిని కూడా గుర్తించి వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, చల్లపల్లి సిఐలు వెంకట త్రినాథ్, నాగ ప్రసాద్,అవనిగడ్డ ఎస్సై రమేష్ పాల్గొన్నారు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మచిలీపట్నం.సబ్ డివిజనల్ పోలీస్ అధికారి.అబ్దుల్ సుభాన్ హెచ్చరించారు. బుధవారం డి ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ సెక్షన్ 144 సీఆర్పీసీ, పోలీస్ సెక్షన్ 30 అమలులో ఉన్నందున ఏ ప్రాంతంలో కూడా నలుగురు కన్న ఎక్కువ మంది ఒక్క చోట గుంపుగా ఉండరాదన్నారు. ఉద్దేశపూర్వకంగా ప్రత్యర్థి పార్టీ నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం,సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వదంతులను పెట్టి ప్రచారం చేయడం నేరం అన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానంగా తిరిగిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వెంటనే పోలీస్ వారికి సమాచారాన్ని ఇచ్చిన యెడల సదరు సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : ఎన్నికల ఫలితాలు దష్ట్యా ముందస్తుగా గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో నలుగురు కలిసి తిరగవద్దని ప్రజలందరికీ ఆదేశాలు జారీ చేసినట్లు గన్నవరం డివిజన్ డిఎస్పి జయసూర్య తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జూన్ 4,5,6 తేదీలో గన్నవరం, పెనమలూరు నియోజకవర్గం లో ఎటువంటి విజయోత్సవ ర్యాలీలుగాని, పబ్లిక్ మీటింగులకు అనుమతులు లేవన్నారు.

వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విభిన్న ప్రతిభావంతులైన (వికలాంగుల) విద్యార్థుల కొరకు ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల బాలుర వసతి గృహం, విజయవాడలో ప్రవేశం కొరకు దరఖాస్తు లు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.కామరాజు ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో విభిన్న ప్రతిభావంతులైన అనగా శారీరక, బధిర, దష్టి లోపం కలిగి, 3వ తరగతి నుండి పి.జి. వరకు చదువుచున్న ఆసక్తి, అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాల్సిన్నారు. ఒకసారి 3వ తరగతి నందు ప్రవేశం పొందిన వారు, వారి వసతికై వేరు వేరు ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు వారి చదువు కొనసాగించుకో వచ్చన్నారు. ఈ వసతి గహంలో విద్యార్థులకు దుస్తులు, భోజనం, వసతి, నోట్సు పుస్తకములు, బెడ్డింగ్ మెటీరియల్, సౌందర్య పోషణ ఖర్చులు ఉచితంగా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అందజేయబడు తుందన్నారు. పైవసతులతో పాటుగా నర్సింగ్ సేవలను కూడా అందజేస్తామన్నారు. కావున జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు (బాలురు) ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అడ్మిషన్ కోరు వారు ఇతర వివరముల కొరకు ఎన్. నాగస్వర్ణ, వార్డెన్ (గ్రేడ్-1, ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల బాలుర వసతి గహం, ఎల్.బి.ఎస్. నగర్, పాయకాపురం, విజయవాడ వారి ఫోను నెం. 9618972097 నందు సంప్రదించాలన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీకష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ముసిబోయిన వెంకటేశ్వరరావు 7వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు రాధాకష్ణ, శివ నాగేశ్వరీల సహకారంతో బుధవారం స్థానిక శాంతి వద్ధాశ్రమంలోని వద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, కంతేటి హరిబాబు, జాజుల తాతారావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పలుచోట్ల ఉన్న ఎస్టీ పిల్లలకు చేయిమార్పు దుస్తులతో పాటు పౌష్టికాహారాన్ని అనాథ అంత్యక్రియ ఫౌండేషన్ కన్వీనర్ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీల జీవితాల్లో మార్పు తీసుకురా వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, ముఖ్యంగా విద్య పట్ల వారిలో అవగాహన కల్పించి యానాదుల అభివద్ధికి కషి చేయాలని అన్నారు. విద్య ద్వారానే వారి జీవితాలకు మార్పు ఏర్పడుతుందని ఆ దిశగా ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు మానవతా వాదులు చేయూతను అందించాలని గడ్డం రాజు తెలిపారు. యానాదుల కాలనీలను అభివద్ధిపరిచి పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని ఆర్థిక ఇబ్బందులు లేని మానవతా వాదులు నగరంలో పలు యానాదుల కాలనీలను దత్తత తీసుకొని మానవత్వాన్ని చాటుకోవాలని గడ్డం రాజు పిలుపునిచ్చారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏపీ యోగాసభ, వాకర్స్ అసోసియేషన్, మచిలీపట్నం వారి సౌజన్యంతో డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొంటూ రక్తదాతలను అభినందించారు. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయవలసిందిగా యోగాసభ వారిని కోరిన వెంటనే స్పందించిన యోగా గురువులు గురునాథ బాబు, రామిశెట్టి దుర్గాప్రసాద్ మరియు ఉదయపు నడక సభ్యులను అభినందించారు. రెడ్ క్రాస్ సెక్రటరీ శంకర్ నాథ్ మాట్లాడుతూ యోగా సభ్యులు వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ రక్తదానం చేసి ప్రాణదాతలు అయ్యారని, ముఖ్యంగా మే నెలలో విద్యా సంస్థకు సెలవులు కావడంతో రక్తం కొరత ఉంటుందని, ఇలాంటి సందర్భంలో రక్తదానం చేయడం గొప్ప విషయం అని దాతలను అభినందించారు. పలువురు సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కె. శివప్రసాద్, రెడ్ క్రాస్ ట్రెజరర్ కొండపల్లి రాంబాలాజీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

26 వరకు ఎన్‌సిసి శిబిరం

శిక్షణా శిబిరానికి హాజరైన ఎన్‌సిసి క్యాడెట్స్

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో జరుగుతున్న ఎన్‌సిసి వార్షిక ట్రైనింగ్ క్యాంపు ఈ నెల 26వ తేదీ వరకు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిజెఎస్ కుమార్ తెలిపారు. బుధవారం క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్. సబ్యాసచిడాష్ ఆదేశాలు మేరకు 16 (ఆంధ్ర) బెటాలియన్ ఎన్‌సిసి క్యాంపు కమాండెంట్ కల్నల్ సన్నార్ సింగ్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి క్యాడేట్స్‌కు డ్రిల్, ఫైరింగ్‌లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎన్‌సిసి క్యాంపుల ద్వారా క్యాడేట్స్‌లో క్రమశిక్షణ, జాతీయభావం పెంపొందుతుందన్నారు. ఈ క్యాంపులో కష్ణాజిల్లా వ్యాప్తంగా 7 కళాశాలల నుండి 207మంది అలాగే 8 పాఠశాలల నుండి 211 ఎన్.సి.సి. క్యాడేట్స్ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు కె.ఎస్. అప్పారావు, యల్.ఆర్.కే. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివనాథ్, కళాశాల చీఫ్ లైబ్రేరియన్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి. అధికారి ఎం.డి. సలీం పాల్గొన్నారు.

భార్యపై కత్తితో దాడి

ప్రజాశక్తి - గుడివాడ : అనుమానం పెనుభూతమై కట్టుకున్న భార్యను హత్య చేసేందుకు ప్రయత్నించాడు ఒక ప్రబుద్ధుడు. గుడివాడ మండలం మల్లాయిపాలెంలోని జగనన్న కాలనీలో నివాసముంటున్న మరీదు నాగరాజుకు భార్య దుర్గాదేవిపై అనుమానంతో తరచూ గొడవలకు దిగుతూ ఉండేవాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం విడాకులు ఇవ్వాలంటూ భార్యతో ఘర్షణకు దిగిన నాగరాజు భార్యను కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడు. భార్య కేకలతో అప్రమత్తమైన ఇరుగు పొరుగు వారు నాగరాజుకు దేహశుద్ధి చేయడంతో అతను పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన దుర్గాదేవిని స్థానికులు 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గుడివాడ రూరల్ పోలీసులు తెలిపారు. నిందితుడు నాగరాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

బాలుడిని అప్పగిస్తున్న పోలీసులు

తప్పిపోయిన బాలుడు అప్పగింత

ప్రజాశక్తి-గన్నవరం : ఆత్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారుజామున హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ కిరణ్ కిశోర్ లు పెద్ద అవుటపల్లి రైల్వే గేటు వద్ద మానసిక స్థితి సరిగా లేని ఒక పిల్లాడిని గమనించారు. స్టేషన్ కు తీసుకుని వెళ్లి అతను వద్ద ఉన్న ఫిషరీస్ డిపార్ట్మెంట్ కార్డు ఆధారంగా మతిస్థిమితం లేని పిల్లోడుగా గుర్తించారు. అతనిది బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు గ్రామం అని తెలుసుకుని ఈపూరుపాలెం ఎస్సై కి సమాచారం ఇచ్చారు. అతని కుటుంబ సభ్యులు ఆత్కూరు పియస్‌కి రాగా బాలుడిని సురక్షితంగా అప్పగించారు . బాలుడిని అప్పగించినందుకు అతని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆత్కూరు పైడి బాబు సిబ్బందిని అభినందించారు.

పర్స సత్యనారాయణకు నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : జీవితాంతం కార్మిక వర్గం కోసం పని చేసిన వ్యక్తి పర్స సత్యనారాయణ అని సిపిఎం గుడివాడ మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అన్నారు. గుడివాడ స్థానిక సుందరయ్య భవన్లో కామ్రేడ్ పర్స సత్యనారాయణ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆర్టీసీ రిటైర్డ్ వైవి సుబ్బారావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ గుంటూరు జిల్లా సత్తెనపల్లె తాలూకాలో జన్మించిన పర్ససత్యనారాయణ స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు రాజీనామా చేసిన 70 మందిలో సత్యనారాయణ కూడా ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో రజిని, గోపాల్, ఆదిలక్ష్మి ,యేసయ్య, వీరమ్మ, ప్రభుదాస్, కేశవరావు, సమీర్, వెంకటేశ్వరరావు , సాంబశివరావు, టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు నివాళులర్పిస్తున్న దృశ్యం

అరిగెల మృతికి సంతాపం

ప్రజాశక్తి - చందర్లపాడు : వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మావయ్య అరిగెల శ్రీనివాసరావు (60) మంగళవారం రాత్రి విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందారు. అరిగెల శ్రీనివాసరావు మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సిపిఎం నందిగామ డివిజన్ కార్యదర్శి కటారపు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాసిం, సిపిఎం చందర్లపాడు శాఖ కార్యదర్శి అరిగెల చిన్న శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

గురుభవానీ సంస్మరణ సభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భవానీభక్తుడైన గురుభవానీ ఈది ఎల్లారావు ఆకస్మిక మృతి తీరని లోటని పలువురు వక్తలు నివాళులర్పించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ భవానీదీక్ష వ్యవస్థాపక గురుపీఠం గురూజీ ఈది ఎల్లారావు సంస్మరణ సభ పాలఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్ వి కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ భవానీ దీక్షల వ్యవస్థాపకంలో ఒకరైన ఈది ఎల్లారావు భవాని దీక్షల విజయవంతానికి తన వంతు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా భవాని దీక్షలను నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసిపి పశ్చిమ అభ్యర్థి షేక్ ఆసిఫ్, ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం అధ్యక్షులు బాయన బాబూజీ (బాబ్జీ), బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, నగరనాడు రాష్ట్ర అధ్యక్షులు పోతిన వరప్రకాష్, కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీరావు, మరుపిళ్ల రాజేష్, ఉమ్మడి చంటి, సిపిఐ నాయకులు జి. కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొరగంజి భాస్కరరావు సభాధ్యక్షత వహించారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - నందిగామ : సాధారణ ఎన్నికల జరిగిన నేపథ్యంలో ప్రజలు శాంతి భద్రతలు పరిరక్షణకు, గ్రామంలో నిర్వహించే తిరునాళ్ళ సందర్భంగా నందిగామ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చారు. సార్వత్రిక ఎన్నికల జరిగిన నేపథ్యంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత గురువారం లింగాలపాడు గ్రామాల్లో శ్రీ లక్ష్మి పేరంటాలా అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా ప్రజల ఇబ్బంది పండగకుండా మంచి వాతావరణంలో తిరునాళ్ల జరగాలని నిర్వహించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా పోలీస్ వారు ఉన్నారని తెలిపారు. లింగాలపాడు గ్రామంలో నందిగామ టౌన్ సీఐ జి ఆర్ కె హనీష్ , ఎస్ఐలు పండుదొర దుర్గమహేశ్వరరావు, సిబ్బంది తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

వివాదాస్పదంగా శ్రీ లక్ష్మీ పేరంటాళ్ల తిరునాళ్ల

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో గురువారం నుండి జరగనున్న శ్రీ లక్ష్మి పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ఎండోమెంట్ శాఖ అధికారులు నిర్ణయం వల్ల వివాదాస్పదంగా మారింది. గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొందని సమాచారం. దీనికి సంబంధించి ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా, గ్రామంలో ఉత్సవ నిర్వహణ ఎండోమెంట్ వారీ నిర్వహించవలసి ఉంది. లేదా గ్రామంలో అన్ని సామాజిక వర్గాలు కలుపుకొని కంపేర్ చేసి వారి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించవలసి ఉంది. ఇదే అంశాన్ని గ్రామానికి చెందిన ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు ప్రతిపాదించగా, అతని ప్రతిపాదనను ఎండోమెంట్ అధికారులు తిరస్కరించినట్లు తెలుస్తోంది.

ఇదే సమయంలో దేవాలయంలో సంబంధించి జమ, ఖర్చులు లెక్కలు చెప్పమని అదే నాయకుడు అడగ్గా చెప్పవలసిన అవసరం లేదంటూ ఎండోమెంట్స్ శాఖ అధికారులు దురుసుగా ప్రవర్తించడంతో వివాదం నడిచింది. దీనికి తోడు అదే గ్రామంలో ప్రధాన సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తికి దేవాలయంతో ఎలాంటి నిర్వహణ బాధ్యతలు లేనప్పటికీ, ఆ వ్యక్తి చేత ఉత్సవాలకు ప్రధాన ఘట్టమైన అమ్మవారిని గద్దె దింపే కార్యక్రమ ఏర్పాట్లు ఎండోమెంట్స్ శాఖ అధికారులు చేస్తున్నట్లు సమాచారం. దీంతో అదే సామాజి వర్గానికి చెందిన వైసిపి నాయకుడు ఏర్పాట్లపై ఎండోమెంట్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎండోమెంట్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా ఉందని సమాచారం. అమ్మవారి గద్దె దింపు గ్రామంలో ఊరేగింపు చేయవలసి ఉంది. ఈ సందర్భంగా ఎండోమెంట్ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయం వల్ల ఘర్షణ జరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. దీనికి ప్రధాన కారణం అయినా ఎండోమెంట్ శాఖాధికారుల ఏకపక్ష వైఖరి కారణమని తెలుస్తుంది. ఇప్పటికైనా గ్రామ ఉత్సవాలకు గ్రామంలోని ప్రధాన సామాజిక వర్గాల పెద్దలను సమన్వయ పరిచి గద్దె దించే కార్యక్రమాన్ని, గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా ఎండోమెంట్ శాఖ అధికారులు ఏర్పాటు చేయాలని, లేనట్లయితే గద్దెదింపే కార్యక్రమం సందర్భంగా కాని, ఊరేగింపు సందర్భంగా గానీ ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దానికి ఆ దేవాలయ ఎండోమెంట్ శాఖ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు.

దుర్గగుడి స్వర్ణతాపడం పనులకు విరాళం

ప్రజాశక్తి, వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం డోనార్ సెల్ నందు విజయవాడ సూర్యారావుపేటకు చెందిన రెండుచింతల సత్య నారాయణ రూ.1,40 లక్షలు అమ్మవారి ఆలయం స్వర్ణ తాప డం పనుల నిమిత్తం ఆలయ ఈవో కెఎస్ రామారావుని బుధ వారం కలిసి అందచేశారు. ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మ వారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పిం చగా, ఈవో అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు.

మొక్కుబడిగా మొక్కల పెంపకం

సరైన సంరక్షణ లేక ఎండిపోతున్న వైనం

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గతంలో జాతీయ రహదారి పక్కన వేసి మొక్కలకు సంరక్షణ లేక ఎండిపోతున్నాయి. కొంతకాలం నీరు పోసి కాపాడి తర్వాత వదిలేయటంతో ఎండిపోతున్నాయి. మొక్కలకు సంరక్షణ లేకపోవడంతో వాటి ఆనవాళ్లు కనిపించటం లేదు. పచ్చదనం తగ్గి పోవటంతో వేసవిలో ఉష్ణోగ్రత పెరిగి భూతాపం ఎక్కువగా ఉంటుంది. మొక్కలను సంరక్షిస్తే కొంత వాతావరణం సమతుల్యత ఉంటుంది. 2021-22 సంవత్సరంలో రాఘవాపురం-కమ్మవారిపాలెం ఆర్అండ్‌బి రహదారి రెండు కిలోమీటర్ల 800 మొక్కలు వేశారు. కంపతో రక్షణ గార్డులు ఏర్పాటు చేసి కూలీలతో నీరు పోయించారు. అనంతరం మొక్కలు సంరక్షణ మరవటంతో పశువులు మొక్కలను తినేశాయి. కేతవీరునిపాడు గ్రామంలో రోడ్డు ఇరువైపులా కిలోమీటర్ల దూరం 400 మొక్కలు వేశారు. ఉపాధి హామీ నిధులు రూ.31,857 ఖర్చు అయ్యాయి. 2023-24లో రూ.21,380తో సోమవారం-రుద్రవరం రహదారిపై 400 మొక్కలు నాటారు. వీటికి నీరు పోయడానికి కూలీలకు రూ.9746 చెల్లించారు. మూడేళ్ల క్రితం గ్రామాల్లో జగనన్న కాలనీల్లో మొక్కలు నాటారు. నీరు పోయడానికి నిధులు లేకపోవటం వల్ల మొక్కలు ఎండిపోతున్నాయి. ఉపాధి హామీ పథకం ఎపిఓ శరత్ మాట్లాడుతూ మొక్కలకు నీరు పోసి సంరక్షణ చేస్తున్నామని తెలిపారు. వర్షకాలంలో ఎండిన మొక్కల స్థానంలో మళ్లీ నాటిస్తామని తెలిపారు.

రోడ్డు పక్కన ఎండిపోయిన కర్రాల్లా మిగిలి పోయిన మొక్కలు

ఉపాధి కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు :

ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు కనీస వేతనం రోజుకి రూ.600 చొప్పున చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పి.అనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కోడూరు గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఈ సందర్భంగా ఉపాధి హామీ పనికి వెళ్తే రోజుకు రూ.200 లు కూడా రావడం లేదని అంతేకాక రెండు పూటలా పని చేయిస్తున్నారని 100 రోజుల పని దినాలలు తమకు సరిపోవడం లేదని తెలిపారు. ఒకే కుటుంబంలో ముగ్గురు ఉంటే ఒక్కొక్కరికి 30 రోజులు మాత్రమే పని దినాలుంటున్నాయని పని ప్రదేశాల్లో తమకు కనీస వసతులు కూడా కల్పించడం లేదని ఆనందరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ పనిని తీసివేయాలని చూస్తుందని అందులో భాగంగానే దేశవ్యాప్తంగా రెండు లక్షల కోట్ల ఉపాధి హామీ పనికి అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం రూ.64 వేల కోట్ల మాత్రమే కేటాయించిందని అందువల్లే ఉపాధి హామీ పనికి అనేక ఆటంకాలు కలుగుతున్నాయని అన్నారు. కూలీలు అందరూ ఏకమై రోజుకు కనీస వేతనం రూ.600 లు వచ్చేలా సాధించుకోవాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే పని ప్రదేశాల్లో టెంట్లు తాగునీరు మజ్జిగ ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అలానే 200 రోజులు అన్ని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నాగమణి దేవి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కోడూరులో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న పి.ఆనందరావు

లింబ్ సాల్వేజ్ సర్జరీ విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : కుడి ముంజేయి పునరావృత సైనోవియల్ సార్కోమాతో బాధపడుతున్న మహిళలకు నగరంలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏఓఐ)లో లింబ్ సాల్వేజ్ సర్జరీని విజయవంతంగా సర్జరీ నిర్వహించినట్లు సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ఇషాంత్ అయినపూరి తెలిపారు. హాస్పటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. కీళ్ల చుట్టూ ఉన్న కణజాలన్ని ప్రభావితం చేసే అరుదైన క్యాన్సర్ రూపం సైనోవియల్ సార్కోమా అన్నారు. ఇది సాధారణంగా తుంటి, మోకీలు, చీలమండ లేదా భుజంలో కనిపిస్తుందన్నారు. అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏఓఐ) వద్ద రోగి ప్రయాణం రెండు కీమోథెరపీ చికిత్సలతో ప్రారంభించినట్లు తెలిపారు. ఆతరువాత సంక్లిష్ట శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసినట్లు తెలిపారు. అనేక సవాళ్ల ఉన్నప్పటికీ శస్త్ర చికిత్స బృందం ముంజేయిలో ముఖ్యమైన నరాలను కాపాడుతూ అన్ని ప్రభావిత భాగాలను విజయవంతంగా తొలగించా రన్నారు. వాస్కులర్ పునర్నిర్మాణం, నరాల పునర్నిర్మాణం జరిగిందన్నారు. ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ చీఫ్ రీజనల్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేంద్ర రెడ్డి పలువురు వైద్యులు పాల్గొన్నారు.

ఫుట్ పెట్రోలింగ్‌లో పోలీస్ సిబ్బంది

అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జూన్ 4వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వెస్ట్ ఏసిపి మురళీ కృష్ణా రెడ్డి తెలిపారు. 2024సం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల లెక్కింపు నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ ఆదేశాల మేరకు డి.సి.పి. హరికృష్ణ పర్యవేక్షణలో టూటౌన్ ఇన్స్పెక్టర్ టి.గణేష్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిట్టినగర్, కెఎల్ రావు నగర్ ప్రాంతాలలో బుధవారం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. జూన్ 4వ తేదీన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు సంద ర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్ర మాలకు పాల్పడకుండా ఉండేందుకు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మాక ప్రాంతాలలో ఫుట్ పెట్రోలింగ్ చేపట్టామన్నారు.

వికలాంగ బాలురకు చేయూత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులైన కన్నా ప్రవీణ్ - సౌమ్య దంపతుల ఆర్థిక సహాయంతో ప్రేమ్ నికేతన్ చిల్డ్రన్స్ హోమ్‌లో నివసిస్తున్న మానసిక, శారీరక వికలాంగ బాల బాలికలకు నిత్యావసర సరుకులు అందజేసి అన్నదానం చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు చిట్టేలు కోటేశ్వరరావు - చిట్టేలు హరీష్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. హరీష్ మాట్లాడుతూ వత్తి రీత్యా విదేశాలకు వెళ్ళినప్పటికీ, వారు పుట్టి పెరిగిన భారతదేశ ప్రజలకు వారి శక్తికొలదీ సేవ చేయాలన్న ప్రవీణ్ - సౌమ్య దంపతుల ఆశను, పలు సేవాకార్యక్రమాల ద్వారా ఆచరణ లో పెట్టిచూపించి, తోటి భారతీయులకు మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు.

అధ్వానంగా రహదారులు

ప్రజాశక్తి-గన్నవరం : పక్క ఫోటోలోని రోడ్డను చూస్తే రహదారులు ఎంత అధ్వానంగా ఉన్నాయో అర్థమవుతుంది. రోజు అటుగా ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ పరిస్థితి మండలంలోని బీబీ గూడెం, గొల్లనపల్లి వద్ద నెలకొంది. ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో రోడ్ల పరిస్థితి దారుణంగా తయారైంది. బీబీ గూడెం ప్రారంభంలో రోడ్డంతా పూర్తిగా ధ్వంసమై పెద్దపెద్ద గోతులు పడ్డాయి. చినుకు పడిందంటే రోడ్డు పై నీరు నిలిచిపోయి వాహన చోదకుల దెబ్బకు ముగురు ఇళ్లలోకి ప్రవేశిస్తుంది. ఈ గోతులు పోడ్చాలని స్థానికులు అడుగుతున్న పట్టించుకున్న వారు లేరు. అదేవిధంగా చర్చి మలుపులో రోడ్డంతా లేచిపోయింది. గ్రావెల్ తో గోతులు పూడ్చారు. అయినా ప్రమాదకరంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ మూడు ప్రమాదాలు జరిగి ఇద్దరు వ్యక్తులు మరణించిన పరిస్థితి ఉంది. గొల్లనపల్లి చెరువు వద్ద, వంతెన వద్ద రోడ్డంతా దెబ్బతింది. పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. ఈ గోతుల్లో పడి వాహన చోదకులు గాయాల పాలవుతున్నారు. రాత్రిళ్ళు ప్రయాణం చాలా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మరమతులకు ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ పనులు చేయకుండా వదిలి వెళ్ళిపోయారు. ఈ రహదారులకు మోక్షం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉంది.

బీబీగూడెం వద్ద గొయ్యి పడిన దృశ్యం

గొల్లనపల్లి వద్ద రోడ్డు లేచిపోయి గొయ్యి పడిన దృశ్యం

ఐటిఐతో మెండుగా ఉద్యోగావకాశాలు

- ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న దేవరపల్లి విక్టర్‌బాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఐటిఐ ఉత్తీర్ణత సాధించిన వారికి ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నా యని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు తెలిపారు.బుధవారం మచిలీపట్నం లో కృష్ణా జిల్లా ఒకేషనల్ గైడెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విక్టర్ బాబు మాట్లాడుతూ డిగ్రీలు చదవాల్సిన అవసరం లేదని పెద్ద పట్టాలు పుచ్చుకోవాల్సిన పనిలేదని, చదువులకు వేలకు వేలు ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా విద్యార్థులు పదో తరగతి తర్వాత ఐటిఐ కోర్సు పూర్తి చేస్తే వారి నైపుణ్యాన్ని బట్టి ప్రభుత్వ - ప్రయివేట్ రంగాల్లో అనేక ఉద్యోగాలు సులభంగా పొందవచ్చు అన్నారు. ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి. గౌరిమణి మాట్లాడుతూ ఐటిఐ తో ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని ఐటిఐ అడ్మిషన్ల జూన్ 10 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరితగతిన దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఆర్.వెంకట్రావ్, ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ డా.సుధాకర్ బాబు.జి, విద్యాశాఖ అధికారి ఐ.పద్మ రాణి,ఒకేషనల్ గైడెన్స్ వై.సత్య బ్రహ్మం,ఒకేషనల్ అధికారి సల్మాన్ రాజ్,ప్రవేట్ ఐటిఐ మేనేజ్మెంట్ ప్రతినిధి కోటేశ్వరరావు,కృష్ణవేణి ఐటిఐ కళాశాల అధినేత కె.రమేష్, ఉపాధి కల్పన శాఖ సిబ్బంది జయరాజ్. జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రత్యేక బస్సు ఏర్పాటు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు తెలంగాణలోని పుణ్యక్షేత్ర సందర్శనకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ టి పెద్దిరాజు తెలిపారు. యాదగిరిగుట్ట నరసింహ స్వామి దేవాలయం, చిలుకూరు బాలాజీ దేవాలయం, ముచింతల్ రామానుజ క్షేత్రం దర్శనానికి శనివారం రాత్రి 11 గంటలకు అల్ట్రా డీలక్స్ బస్సు బయలుదేరి తిరిగి సోమవారం ఉదయం మచిలీపట్నం చేరుతుందన్నారు. ఛార్జీ ఒక్కరికి రూ.1600 అని, ఈ స్పెషల్ బస్సుకు రిజర్వేషన్ సౌకర్యం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ బస్సునకు టికెట్లను ఆన్లైన్ నందుగానీ, ఎ టి బి ఏజెంట్లు వద్దగాని, రిజర్వేషన్ కౌంటర్ వద్ద గాని పొందవచ్చన్నారు

చలసాని సారథ్యంలో కృష్ణామిల్క్ యూనియన్ విస్తృత అభివృద్ధి

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లాలో పాల ఉత్పత్తి రంగం ఎంతో అభివృద్ధి చెందింది అని యూనియన్ జిల్లా డైరెక్టర్ పాలడుగు నాని తెలిపారు. చలసాని బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం బుద్ధవరం ఫీడ్ ప్లాంట్ నందు జిల్లా పాలకవర్గ సభ్యులు పాలడుగు రామ వర ప్రసాద్ (నాని) పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాని మాట్లాడుతూ చలసాని ఆంజనేయులు వచ్చిన తరువాత ఈ ఐదు సంవత్సరాల కాలంలో 54 రూపాయలు ఉన్న పాల సేకరణ ధరను పలు దఫాలుగా 80 రూపాయలు చేయుట జరిగినదన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో బోనస్ రూపేణ 250 కోట్ల రూపాయలు బోనస్ చెల్లింపు జరిగినదని, వార్షిక టర్నోవర్ 712 కోట్లనుండి 1196 కోట్లకు పెంచుట జరిగినదని చెప్పారు. కొత్తగా పాల ఉత్పత్తుల భవనం ప్రారంభించటంతో పాటు వీరవల్లి నందు నూతన పాల ఫ్యాక్టరీలను సకాలంలో ప్రారంభించటం జరిగిందన్నారు. పాడి రైతు సంక్షేమంలో భాగంగా క్షీరబంధు ద్వారా 8 కోట్ల ఖర్చుతో 1543 మరణించిన పాడి రైతు కుటుంబాలకు ఆసరాగా రూ.50,000 ఇవ్వడం జరిగిందన్నారు. ఐదు కోట్ల ఖర్చుతో 2266 పాడి రైతు కుటుంబాల్లో వివాహం సందర్భంగా సమితి ఆశీర్వాదం 20,000 రూపాయల విలువగల బంగారు నాణ్యం ఇవ్వడం, నాలుగు కోట్ల ఖర్చుతో పసు జాతి అభివృద్ధికి మేలు జాతి వీర్యం సరఫరా చేయటం, 11 కోట్ల ఖర్చుతో పాడి పశువుల అత్యవసర వైద్య సదుపాయం అందించడం వంటి ఎన్నో బహత్తర కార్యక్రమాలు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు పాల్గొన్నారు.

గన్నవరంలో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక పాల శీతలీకరణ కేంద్రం నందు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పదవి బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా పాల శీతలీకరణ కేంద్రం బుధవారం జిల్లా పాలకవర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు, అర్జా వెంకట నగేష్ లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మేనేజర్ తోట సత్యనారాయణ, ఫీడ్ కమిటీ సభ్యులు మోతుకూరి వెంకటేశ్వరరావు వివిధ పాల సంఘాల అధ్యక్షులు సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో...

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

రోడ్డు ప్రమాదాలను నివారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. రవాణా, పరిశ్రమలు, ఏపీఐఐసీ, పర్యాటక, కార్మిక, చేనేత, కాలుష్య నియంత్రణ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలపై బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రవాణా శాఖ ద్వారా వాహనాలకు పర్మిట్ జారీ, రెవెన్యూ వసూళ్ళు, వాహనాల లైఫ్ టాక్స్ వసూళ్లు, తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆన్లైన్లో (ఈ -డీటెయిల్ల్ ఆక్సిడెంట్ రిపోర్ట్) నమోదు కలెక్టర్ పరిశీలించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం ప్రతి నెల 3వ శుక్రవారం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో పరిశ్రమల శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు గురించి కలెక్టర్ ఆరా తీశారు, పారిశ్రామికీకరణ వద్ధికి కృషి చేయాలన్నారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు ప్రతినెల నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ఆటోనగర్ లలో, మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక కాలుష్యం నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో పర్యాటక శాఖ ప్రాజెక్టులపై కలెక్టర్ ఆరా తీశారు. పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి పురేంద్ర, పరిశ్రమల శాఖ జిఎం వెంకట్రావు, పర్యాటక శాఖ అధికారి రామ్ లక్ష్మణ్, కార్మిక, చేనేత శాఖా అధికారులు పాల్గొన్నారు .

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ అధికారులు

జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ

ప్రజాశక్తి-ఘంటసాల : గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకంలో రెండవ రోజు అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆచార్య ఎన్.జి.రంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా.అపర్ణ, డా.విజయ్ కుమార్ లు పాల్గొన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ విద్యార్థినులు నినాదాలు చేశారు. అనంతరం ఘంటసాలలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు వివిధ ఆటలు, ఎస్ఏ రైటింగ్, వక్తృత్వ, పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ జీవన వైవిధ్య దినోత్సవ ఆవశ్యకతను గురించి విద్యార్థినులు తెలియజేశారు.

జోరుగా పందేలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్రంలో పార్టీ నాయకుల గెలుపు ఓటముల, ప్రభుత్వం ఏర్పాటుపై ఉయ్యూరు పరిసర మండలాల్లో జోరుగా పందేలు జరుగుతున్నాయి. పెనమలూరు, పామర్రు నియోజకవర్గాల్లో తెలుగుదేశం, జనసేన, వైసిపి నాయకుల గెలుపు, ఆధిక్యతలపై లక్షల్లో పందేలు సాగుతున్నాయి. చంద్రబాబునాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలుపు ఓటములతో పాటు రాష్ట్రంలో ఏర్పడబోయే ప్రభుత్వంపై పందేలు కడుతున్నారు.

టిడిపి నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలం లోని చిల్లకల్లు, షేర్ మహమ్మద్ పేట గ్రామ టిడిపి నాయ కులు, కార్యకర్తలు టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్య పేట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం చిల్లకల్లు, షేర్ మహమ్మద్ పేట గ్రామాల నుండి మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం వరకు పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రను జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేపట్టిన వారికి మార్గమధ్యంలో జయంతిపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ బండ్ల జాన్ ప్రకాష్ మజ్జిగ, వాటర్ ప్యాకెట్లను ఏర్పాటు చేశారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయం ఆదేశానుసారం ఆరో రోజు బుధవారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులచే పుస్తక పఠనంలో పొడుపుకథలు, సుమతీ శతకం పద్యాలు నేర్పించారు. తదుపరి అనుమంచిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఇటి ఉపాధ్యాయురాలు మణిరత్నం మెడిటేషన్ ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించి వారితో మెడిటేషన్ చేయించారు. అనంతరం చదరంగం, చిత్రలేఖనం నేర్పించారు. ఈ కార్యక్రమంలో కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ, సిబ్బంది శ్యామల, రమేష్, సత్యవతి పాల్గొన్నారు.

పోటీల నిర్వహణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పుస్తకాలు చదివించటం, యోగా నేర్పించటమే కాకుండా దేశభక్తి గీతాలను పాడించారు. చెస్, కారమ్స్ ఆటల పోటీలు నిర్వహించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి నిరుద్యోగి ప్రశాంత్ కారమ్స్ బోర్డును గ్రంథాలయానికి బహుమతిగా అందజేశారు.

స్వామికి బంగారు నక్లెస్ బహూకరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి శ్రీ స్వామివారి అలంకరణ నిమిత్తం 39 గ్రాముల బంగారు రాళ్ల నెక్లెస్‌ను వరంగల్ వాస్తవ్యులు తుర్లపాటి సుబ్రహ్మణ్య సాయి వెంకట వేద తరుపున తండ్రి ఉదయభాస్కర్, తల్లి జయప్రద దేవస్థానం అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ సిబ్బంది శ్రీ స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేసినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి జయప్రకాష్ బాబు తెలిపారు.

వేదాద్రిలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో ఆయుష్మాన్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆయుర్వేదిక్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన మాజీ శాసన సభ్యులు శ్రీరాం తాతయ్య పరిశీలించారు. మెడికల్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ కృష్ణ మోహన్, యోగా టీచర్ అశ్విని మాట్లా డుతూ వేదాద్రి గ్రామంలో యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి కళ్యా ణం సందర్భంగా యాత్రికులకు ఎక్కువగా వస్తారని, వైద్యసేవలు ఎక్కువ అందించాల్సిన అవసరంటుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ డిపార్టుమెంటు సిబ్బంది పాల్గొన్నారు.

గోద్రెజ్ క్యాపిటల్ క్రీమ్‌లైన్ ఉత్పత్తులు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ సంస్థ గోద్రెజ్ క్యాపిటల్ సంస్థ డైరీ ఫామ్ రుణాలను ప్రారంభించినట్లు సంస్థ ఏరియా హెడ్ శ్రీడ్ కె.ఎస్. ప్రసాద్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. డైరీ ఫామ్ రుణాలను ప్రారంభించడంతో తమ సంస్థ వ్యవసాయ రంగంలోకి కూడా ప్రవేశించిందని తెలిపారు. క్రీమ్‌లైన్ డైరీ ప్రొడక్ట్స్ ద్వారా ఈ డెయిరీతో భాగస్వామ్యం ద్వారా ఉత్పత్తులను అందించేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో క్రీమ్‌లైన్ ఉత్పత్తులను కూడా ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు పని కల్పించాలి

వినతిపత్రం ఇస్తున్న కూలీలు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - చందర్లపాడు : మూడు వారాల నుండి ఉపాధి కూలీలకు పని కల్పించడం లేదని మండలంలో పలు గ్రామాల్లో పని కల్పిస్తున్నారని ఇక్కడ కూడా కల్పించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన చందర్లపాడులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎపిఒ జి.వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు మాట్లాడుతూ చందర్లపాడులో చందర్లపాడులో వ్యవసాయ కూలీలు ఎక్కువగా ఉన్నారన్నారు. ఉపాధి కూలీలకు పని కల్పించడంలో చందర్లపాడు ఫీల్డ్ అసిస్టెంట్ ఎపిఒ విఫలమయ్యారని అన్నారు. ఉపాధి కూలీలకు పని చూపించి పనికల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే స్పందించి ఉపాధి కూలీలకు సరిపడా పని చూపించి ప్రతి కుటుంబానికి 100 రోజులు పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చినుకు పడితే కూలీలు వ్యవసాయ పనుల నిమిత్తం పనులు చేసుకుంటారు. ఉపాధి పని నీరు గారే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల సానుకూలంగా కూలీ రేట్లు పెంచినప్పటికి పని కల్పించకపోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. వెంటనే పని కల్పించాలని లేకుంటే ఆందోళనకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, ఉపాధి కూలీలు కె.సీతారావమ్మ, బి.శివమ్మ, మద్దినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా బాణాసంచా తరలిస్తున్న ఆటో సీజ్

మాట్లాడుతున్న ఎస్ఐ నబి

ప్రజాశక్తి - గంపలగూడెం : అక్రమంగా క్రాకర్స్ తరలిస్తున్న ఆటోను సీజ్ చేసినట్లు తిరువూరు సిఐ షేక్ అబ్దుల్ నబీ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో నబి విలేకరులతో మాట్లాడారు. బుధవారం తమకు వచ్చిన సమాచారం మేర ఈ సీజ్ జరిగిందన్నారు. గంపలగూడెం వైపు నుండి నెమలి వైపునకు తరలిస్తున్న రూ.25 వేల క్రాకర్స్‌ను వశపరచుకున్నట్లు తెలిపారు. క్రాకర్స్‌ను అమ్మకం, కొనుగోలు చేసిన, తరలిస్తున్న డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు సిఐ వివరించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ, రేపటి ఎన్నికల రిజల్ట్ నేపథ్యంలో కూడా ఎక్కడైనా క్రాకర్స్‌ను ఉపయోగిస్తే అమ్మిన షాపులను సీజ్ చేస్తూ, వ్యక్తులపై కఠిన చర్యలు చేపడతామన్నారు.

విజయోత్సవాలకు చెక్ : జరగనున్న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడైనా విజయోత్సవాలు, ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. దీనికి సంబంధించి, రాష్ట్రంలో ఎక్కడా అనుమతులు ఉండబోవని తెలిపారు. అందుకు సంబంధించిన డీజేలు, ట్రాక్టర్లు, ఆటోలు, బైకులను సీజ్ చేస్తామని తెలిపారు. సమయాన్ని పాటించాలని అటు పార్టీ వర్గాలకు, ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ ఉన్నారు.

గ్రంథాలయం సందర్శన

గ్రంథాలయంలో నగేష్, విద్యార్థులు, తదితరులు

ప్రజాశక్తి - కంచికచర్ల : గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పొందాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.నగేష్ అన్నారు. బుధవారం స్థానిక గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు అందుతున్న శిక్షణపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో వివిధ రకాల పుస్తకాలతో పాటు విద్యార్థులు పోటీ పరీక్షల అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉన్నాయన్నారు. వేసవి కాలంలో విద్యార్థుల నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో బోధన చేయటానికి ముందుకు వచ్చిన సిబ్బందిని అభినందించారు. చదువుతో పాటు వివిధ రకాల ఆటలు, పాటలు, యోగా శిక్షణ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. బుధవారం క్యాంప్‌లో డ్రాయింగ్ మాస్టర్ సర్వేశ్వర రావు విద్యార్థులకు డ్రాయింగ్ నేర్పినారు. ఎమ్.కనకారావు విద్యార్థులకు క్రాఫ్ట్ వర్క్ నేర్పినారు. డాన్స్ మాస్టర్ నవీన్ నానీ విద్యార్థులకు డాన్స్ నేర్పించారు. యోగా మాస్టర్ ఎమ్.మల్లికార్జునరావు యోగాసనాలు విద్యార్థులకు నేర్పినారు. అనంతరం విద్యార్థుల చే పుస్తక పఠనం చేయించారు. ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ -2 గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పాల్గొన్నారు.

వ్యవసాయ సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వ్యవసాయ విద్య విస్తృత వ్యాప్తికి గుంటూరు లాం సార్వత్రిక, దూర విద్యా కేంద్రం ఎంతోమంది రైతులు, మహిళలు, యువత, ఆసక్తి కలిగిన వారు విద్యను పొందేలా దూర విద్య ద్వారా వ్యవసాయ సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించినట్లు గరికపాడు డాక్టర్ కే ఎల్ రావు కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు తెలిపారు. జులై నుండి ప్రారంభం కానున్న మూడు ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్సులు (మిద్దె తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపకం, జీవన ఎరువులు పెంపకం) ఎనిమిది వారాలు (రెండు నెలలు) నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు రూ.1,500లు చొప్పున చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఆన్లైన్ సదుపాయం కలిగి ఉండాలన్నారు. ఈ సర్టిఫికెట్ కోర్సులు చేసేందుకు ఆసక్తి గల వారు తమ పేర్లను జూన్ 20వ తేదీ లోపు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వెబ్ సైట్ సందర్శించాలని కోరారు.

రహదారికి అడ్డంగా నిలిచిన లారీతో సమస్య

ప్రజాశక్తి - గంపలగూడెం : విజయవాడ నుండి గంపలగూడెం పోతున్న ఐరన్ లారీ గేర్ బాక్స్ దెబ్బతినడంతో రహదారికి అడ్డంగా ఆగిపోయింది. కొత్తపల్లి అడ్డరోడ్డు సమీపాన ఉన్న భారత్ పెట్రోలు బంకు ఎదురుగా, ఏపీ 60 టేక్ యు 14 69 అని నంబర్ గల లారీ గేర్ బాక్స్ దెబ్బతిని ముందుకు కదలలేక పోయింది. సదర్ డ్రైవర్ నిలిపివేసినట్లు ప్రయా ణికులు తెలిపారు. గంటల తరబడి ప్రధాన రహ దారికి అడ్డంగా ఉన్న ఈ లారీ తో ప్రజల కు, ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

గానుగపాడులో 'బడిబాట'

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండల పరిధిలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాణ్యమైన విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఎం.రాంప్రదీప్, రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. బుధవారం గానుగపాడులో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు కలిపిస్తున్న సౌకర్యాలను, విద్యాబోధన వివరాలతో కూడిన ప్రచార కరపత్రాలను, విద్యార్థులకు, తల్లిదండ్రులకు పంపిణీ చేశారు.

హోటల్ దగ్ధం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మెయిన్ రోడ్డు శ్రీనివాస్ థియేటర్ సెంటర్‌లో గల కేరళ హోటల్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు పూర్తిగా దగ్ధమైంది. బుధవారం రాత్రి సుమారు రెండు గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో హోటల్లోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. రూ.మూడు లక్షల వరకు నష్టం వాటిల్లిందని హోటల్ యాజమాని సజీ రెవెన్యూ అధికారుల ముందు బోరున విలపించాడు. బతుకు దెరువు కోసం కేరళ నుండి ఇక్కడికి వచ్చి హోటల్ నడుపుతూ జీవిస్తున్నట్లు తెలిపాడు. ప్రభుత్వం తమకు ఆర్థిక సహాయం చేయాలని సజీ కోరుతున్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని సుందరయ్య కాలనీలో బుధవారం తెల్లవారు జామున పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిం చారు. ఎన్నికల కౌంటింగ్ భద్రతా దృష్ట్యా ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఇంటిలో ఎంత మంది ఉంటున్నారు, ఆ ఇంటిలో ఉన్న బైకులు, అటోలు తదితర వాహనాలకు సంబంధించిన రికార్డులను సేకరించారు. ఈ సందర్భంగా రికార్డులు సరిగా లేని 12 బైకులు, రెండు ఆటోలు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఐదుగురు ఎస్ఐలు, 40 మంది పోలీసులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వచ్చే నెల 4న ఓట్ల లెక్కింపు సందర్భంగా సిబ్బందికి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మైలవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ అవగాహన కల్పించారు. అసెంబ్లీకి 12, పార్లమెంటుకు 17 టేబుల్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ ఏ విధంగా నిర్వహించాలో, వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఒలు పాల్గొన్నారు.

గుత్తేదారులతో కలిశారు...
కోట్లు మింగేశారు....!

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు విడుదల చేస్తున్న నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశీలించి జరుగుతున్న అభివద్ధి పనులను ఏర్పాటు చేయాల్సిన అధికారులే అటు నాయకులు ఇటు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కోట్లు కొల్లగొట్టేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినివి స్తున్నాయి. దాదాపు రూ.12 కోట్ల రూపాయలతో వేసిన సిమెంట్ రోడ్లకు నాణ్యత, అలాగే రోడ్డు ఇరువైపులా గ్రావెల్స్ వేయకుండా బిల్లులు మంజూరు చేయడమే ఇందుకు నిదర్శనంగా తెలుస్తోంది. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం అయితే పర్వాలేదు కానీ సాక్షాత్తు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పెడన మండలంలో చోటుచేసుకుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పాత బల్లిపర్రులో 8 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్స్ వేయని దృశ్యం

ప్రజాశక్తి-పెడన : సేకరించిన వివరాలు ప్రకారం గత మూడున్నర సంవత్సరాల క్రితం ఆయా గ్రామ పంచాయతీలోని నూతన పాలకవర్గం ఎన్నికైన విషయం అందరికీ తెలిసిందే. అయితే మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలు, అలాగే 36 శివారు గ్రామాలు ఉన్నాయి. వీటిల్లో ఆయా పంచాయతీల సర్పంచ్లు, కార్యవర్గ సభ్యులు ఆమోదంతో ఎన్ఆర్ఈ జీఎస్, గడపగడపకు (జిల్లా పరిషత్), ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, పంచాయతీరాజ్, 12వ ఆర్థిక సంఘ నిధులు నుంచి దాదాపు రూ. 12 కోట్ల రూపాయలు పైగా ఆయా గ్రామాల్లోని సిమెంట్ రోడ్లకు నిర్మించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. పలుమార్లు జరిగిన మండల పరిషత్ సర్వసభ సమావేశాల్లో కూడా ఆమోదాలు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల్లోని రోడ్లు వేసేందుకు టెండర్ల రూపంలో కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. అయితే ఇదే అదునుగా భావించిన ప్రజా ప్రతినిధి ఒకరు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అరకొర నాణ్యతతో దాదాపు 80 కిలోమీటర్ల పొడవునా ఆయా గ్రామాల్లోని సిసి రోడ్లను నిర్మించారు. వీటికి ఇరువైపులా మీటర్ నుంచి మీటర్ న్నర వెడల్పుతో మార్జిన్ లోని రబ్బిష్ వేయాల్సి ఉంది. ఇందుకు అయ్యే ఖర్చు 100 మీటర్లకు గాను ఆయా ప్రాంతాల్లోని మెరక నిమిత్తం బట్టి 18 వేల నుంచి 22 వేల వరకు చెల్లిస్తారు. ఇవి కూడా టెండర్లను భాగమే. కానీ మండలంలోని ఆయా గ్రామాల్లో వేసిన సిమెంట్ రోడ్డులకు గ్రావెల్స్ను మాత్రం ఎక్కడ వేయలేదు. దీనివలన దాదాపు కోటిన్నర వరకు ప్రభుత్వ సుమన్ దండుకున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సిమెంట్ రోడ్డు అలాగే ఇరువైపుల మార్జిన్లు అంతేకాకుండా వేసిన సిమెంట్ రోడ్డు దూరంతో పాటు ఎవరి ఇంటి వద్ద నుంచి ఎక్కడ వరకు వేసామని తెలిపే బోర్డులను కూడా కేటాయించి అంచనాల్ని రూపొందిస్తారు. అయితే వీటిని ఏ ఒక్క గుత్తేదారుడు అమలు చేయలేదు. కానీ ఇలాంటివి ఏమీ లేకుండా కేవలం సిమెంట్ రోడ్డు మాత్రమే వేసి వదిలేశారు. దీని వలన దాదాపు రూ.1.25 కోట్ల రూపాయలు దుర్వయినియెగం ఆయినట్లు తెలుస్తోంది. వీటిపై ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో పాటు చేయవలసిన పనులను పరిశీలించాల్సిన అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వీటిల్లో 90 శాతం పనులు పూర్తయ్యాయని ఎం బుక్ లో నమోదు చేసి బిల్లులు కూడా చెల్లించేశారని తెలుస్తోంది. దీనిపై పంచాయతీరాజ్ ఇంచార్జి చేయి ఏఈ లోయ జయరాజు వివరణకు ప్రయత్నించగా ఫోన్లో అందుబాటులో ఉండడం లేదు. ఎంపీడీవో రెడ్డిని వివరణ కోరగా అయ్యే గ్రామాల్లో నిర్మించిన సిమెంట్ బిల్లు ఎంత వరకు చెల్లింపులు జరిగాయి తనకు తెలియదు అన్నారు. గ్రామంలో వేసిన సిమెంట్ రోడ్లకు గ్రావెల్స్ ఎందుకు వేయలేదని ఎవరైనా గ్రామస్తులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని చెప్పడం కోసం మెరుపు.

సిఐటియులో చేరిక

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీలో తడి చెత్త. పొడి చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్లు మున్సిపాలిటీ పరిధిలో 42 మంది సిఐటియు యూనియన్‌లో సభ్యులుగా చేరారు. ఈ సందర్భంగా వ్యాన్ డ్రైవర్లు మాట్లాడుతూ తమకు నెల సక్రమంగా జీతాలు ఇవ్వటం లేదని, అలాగే సంవత్సరానికి 2000 పెంచుతామని చెప్పి మోసం చేశారని, వ్యాన్ రిపేర్ వస్తే ఆ డబ్బులు కూడా వర్కర్స్ దగ్గర జీతం నుండి కట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు .వై సరళ. వారందరితో మాట్లాడి 42 మందిలో 12 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. వ్యాన్ డ్రైవర్ల యూనియన్ కమిటీ సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఉప్పాడ త్రిమూర్తులు,ఉపాధ్యక్షులుగా జి.నరసింహరావు. కార్యదర్శిగా నరేంద్ర. సహాయ కార్యదర్శిగా నజీర్. కోశాధికారిగా సురేష్, కమిటీ నెంబర్లుగా సాయి, నవీన్. సూర్యనారాయణలతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఇవిఎం ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 13వ తేదీ ఎన్నికల సందర్భంగా ఈవీఎం ధ్వంసం చేసిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని శాశ్వతంగా ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడుగా ప్రకటించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈవీఎం ధ్వంసం చేసినట్లు తెలిసిన రాష్ట్రంలో ఎన్నికల వ్యవస్థ ఎందుకు స్పందించలేదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించే వరకు స్పందన ఎందుకు లేదన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా కేంద్ర ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని బుద్ధ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ నాయకులు వీర రాఘవులు మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కీర్తిశేషులు మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శిష్యుడుగా పేరుగాంచిన దిడ్ల వీర రాఘవులు (60)బుధవారం ఉదయం విజయవాడ ప్రైవేట్ వైద్యశాలలో మృతి చెందారు. ఆయన ఆదివారం పక్షవాతానికి గురికాగా కుటుంబ సభ్యులు హుటాహుటిన విజయవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన తీవ్రమైన అనారోగ్యానికి గురై మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీర రాఘవులు మొదట నుండి కాంగ్రెస్ వాదిగా కొనసాగుతూ అనేక పార్టీ పదవులు నిర్వహించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇండియా వేదిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్మూర్తి గెలుపు కోసం తీవ్రంగా కషి చేశారు. ఆయన మతి పట్ల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డివై దాస్ సంతాపం తెలిపారు. విజయవాడ నుండి రాఘవులు మృతదేహాన్ని స్వగ్రామమైన అశ్వరావుపాలెం గ్రామానికి తీసుకురాగా దాసు రాగాలు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది రామ్మోహన్రావు, న్యాయవాది కర్ర సుధాకర్, రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పూ ట్టి కష్ణుడు తదితరులు ఆయనకు నివాళి అర్పించారు. వీర రాఘవులకు ఒక కుమార్తె, ఇరువురు కుమారులు ఉన్నారు.

రాఘవులు మతదేహానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తున్న డివై దాస్ (ఇన్‌సెట్లో వీరరాఘవులు)

కొనకళ్ళ నారాయణరావు పరామర్శిస్తున్న దృశ్యం

కొనకళ్లకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణను ఆయన ఇంటి వద్ద దివిసీమ తెలుగు మహిళ నాయకులు బుధవారం పరామర్శించారు. నారాయణరావు ఇటీవల ఆయన ఆర్ట్ సర్జరీ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత ఆధ్వర్యంలో మహిళ నాయకులంతా వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ దుర్గ గుడి సభ్యురాలు విశ్వనాథపల్లి పాప, మహిళ నాయకులు లంకిశెట్టి నీరజ, వసంత, యాసం లంకమ్మ, సుంకర లక్ష్మి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఉషారాణి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - గుడివాడ : పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన తిరువూరులో జరిగిన ఉమ్మడి కష్ణాజిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్, మాస్టర్స్ విభాగాల్లో గుడివాడ లిఫ్టర్లు ప్రతిభ చాటారు. పతక గ్రహీతలను స్దానిక ఏలూరు రోడ్డులోని ఫిట్‌జోన్ జిమ్ ఆవరణలో బుధవారం పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సైదా, ఐఎంఏ నాయకులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ మలిరెడ్డి రవిలు అభినందించారు. బాలికల సబ్ జూనియర్స్ టీ.వెన్నెల 105 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్, 95 కిలోల బరువు నెత్తి రిత్విజ సిల్వర్ మెడల్, బాలుర విభాగంలో 140 కిలోల బరువు నెత్తి ఎన్.మోహన్ గోల్డ్ మెడల్ సాధించారు. జూనియర్ విభాగంలో 95 కిలోల బరువు నెత్తి వివేకానంద గోల్డ్ మెడల్, 90 కిలోల బరువు నెత్తి రిత్విక్ సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే సీనియర్ కేటగిరిలో మణికంఠ 430 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్, ఎల్ షేరిల్ సిల్వర్ మెడల్ గెలుపొందారు. మాస్టర్స్ విభాగంలో 215 కిలోల బరువు నెత్తి గంటా సురేష్ గోల్డ్ మెడల్, 93 కిలోల శరీర బరువు కేటగిరిలో పి.రవికుమార్ 320 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్, 96 కిలోల శరీర బరువు కేటగిరీలో వెంకటేశ్వరరావు 190 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో జిమ్ సభ్యులు, పలువురు లిఫ్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో...

ఉంగుటూరులో...

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా బుధవారం విదార్థులకు ఆటలపోటీలు నిర్వహిం చారు. ఖోఖో, చెస్, క్యారమ్స్, లెమన్స్పూ న్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు శిభిరం ముగింపురోజున బహుమతులు అందజేయ నున్నట్టు గ్రంథాలయ అధికారి రమణి తెలిపారు. రిసోర్స్ పర్సన్ కె పవన్ విద్యార్థులచేత పుస్తకపఠనం గావించి పుస్తకాలు చదవడం వల్ల ప్రయోజనాలు తెలియజేశారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని ఉంగుటూరు గ్రంథాలయ అధికారి ఉప్పలపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తక పఠనం, కథలు చెప్పడం, క్యారమ్స్,లూడో, క్రాఫ్ట్, మట్టి బొమ్మలు తయారు చేయించడం నేర్పించారు. అలాగే ఉంగుటూరు మండలం మానికొండ గ్రామంలోని వేసవి విజ్ఞాన శిబిరానికి ఆదరణ పెరుగుతోంది. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఏదో ఒక కొత్త కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తు న్నారు. చిన్నపిల్లల నుండి పెద్దవారి దాక అందరికీ అవసరమైన ఎన్నో విద్య, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, చారిత్రక, సైన్స్, ఇంజనీరింగ్, సాహిత్యం, ఆర్థిక రంగాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండడంతో వారికి అవి ఎంతగానో ఉపయోగప డుతున్నాయని స్థానిక గ్రంథాలయ అధికారి ఎల్.హరికష్ణ తెలిపారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** విద్యార్థులు టీవీలకు సెల్‌ఫోన్లకు అల వాటు పడకుండా వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని గ్రంథాల అధికారిని టీ వాణి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు నీతి కథలు, పుస్తక పధనం వల్ల భాష పై మంచి పట్టు వస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.

ప్రజా సమస్యలను విస్మరించిన వైసిపి, టిడిపి నేతలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : రాష్ట్రంలో హింస, సవాళ్లలో నిమగ్నమైన నేతలు ప్రజల సమస్యలు విస్మరించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. దేశ ప్రధాని మోడీ విద్వేషాలను, మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం అమానుషమన్నారు. సిపిఎం ప్రజలను అంటి పెట్టుకొని, ప్రజా ఎజెండాను ముందుకు తెస్తుందన్నారు. బుధవారం 58వ డివిజన్ సింగ్ నగర్ ప్రాంతంలో ఆయన సిపిఎం నాయకులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ తిరిగారు. ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. డ్రెయిన్‌లు పొంగిపొర్లుతున్నా, పారిశుధ్యం దెబ్బతింటున్నా, చెత్త వాహనాల డ్రైవర్లు సమ్మెలో ఉన్నా, అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని ప్రజల తమ గోడు వెళ్ళబుచ్చారు. సంక్షేమ పథకాల లబ్ధి చేకూరడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ అసహనంతో విద్వేషాలను రగుల్చుతున్నారన్నారు. మతాల మధ్య చిచ్చు రేపుతూ ఉపన్యాసాలు చేస్తున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నారు. బహిరంగ ప్రకటనలతో రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్పిస్తున్నారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలకు, చట్టాలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికార యంత్రాంగం ప్రభుత్వాలకు, పార్టీలకు, నేతలకు దాసోహం అనడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థితిలో సిపిఎం ఎన్నికల అనంతరం ప్రజలను అంటిపెట్టుకొని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల ఎజెండాను ముందుకు తెస్తుంది. ధన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నది. ప్రజలు, వివిధ పార్టీల కార్యకర్తలు... బిజెపి, మోడీ విద్వేష ఎజెండా ప్రమాదాన్ని గమనించి తిప్పి కొట్టాలి. మోడీకి వత్తాసు పలుకుతున్న టిడిపి, వైసిపిల నేతల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. తప్పులను ఖండించాలని చైతన్య పరిచారు. ధన రాజకీయాలను తిప్పి కొట్టాలని హెచ్చరించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సూచించారు. నేడు జరిగిన పర్యటనలో సిపిఎం నేతలు బి.రమణరావు, కె.దుర్గారావు, నిజాముద్దీన్, విజయ, దేవి కుమారి, మూర్తి, ఎంఎన్ పాత్రుడు, రమేష్, మారుతి శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్ వాసులతో మాట్లాడుతున్న బాబూరావు

లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

ప్రజాశక్తి - కంచికచర్ల : స్థానిక రామాలయంలో బుధవారం రాత్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నరశింహ స్వామి జన్మదినోత్సవం, స్వాతి నక్షత్రం పురస్కరించుకొని కంచికచర్లకు చెందిన ప్రముఖులు నంబూరు వెంకయ్య, నాగేంద్రమ్మ, శ్రీ వెంకటేశ్వర స్వామి లారీ ట్రాన్స్ పోర్ట్ అధినేత నంబూరు నరశింహారావు (పెదబాబు), అంజనీదేవి దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు పీటలపై కూర్చుని శాంతి కల్యాణం నిర్వహించారు. రామాలయం అర్చకులు తారంబాబు బందం కల్యాణంలో పాల్గొన్నారు.

భవానీపురం ఔట్ ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ప్రజలతో మాట్లాడుతున్న సిఐ దుర్గాప్రసాద్, సిబ్బంది

ఔట్ ఏజెన్సీలో పోలీస్ పెట్రోలింగ్

ప్రజాశక్తి, భవానీపురం : విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఔట్ ఏజెన్సీ ప్రాంతంలో భవానీపురం సిఐ డి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పెట్రోలింగ్ నిర్వహించారు. భవానీపురం స్టేషన్‌కి కొత్తగా వచ్చిన సీఐ ప్రసాద్ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల్లో అవగాహన తీసుకొస్తూ కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి గొడవలు, విద్వేషాలు, అరాచకాలు జరగకుండా ఎప్పటికప్పుడు ప్రజల్లో ధైర్యం నింపుతున్నారు. స్థానిక నాయకులతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లందరిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

నూతన విద్యా సంవత్సరంలో

బైజూస్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అతిపెద్ద లెర్నింగ్ సెంటర్లలో అగ్రగామిగా ఉన్న బైజూస్ విద్యార్థుల కోసం కొత్త బ్యాచ్‌లను ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ హెడ్ ఎం.ఎస్.కె.ఈశ్వర్ తెలిపారు. నగరంలోని బైజూస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 -25 అకడమిక్ విద్యా సంవత్సరంలో ప్రవేశానికి సంబంధించి నూతన బ్యాచ్‌ను ప్రారంభించారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల కోసం తరగతి గది ఆధారిత ప్రోగ్రామ్‌లను అందిస్తున్నామని, బైజూస్ డిజిటల్ లెర్నింగ్ యూనివర్స్‌కు యాక్సెస్‌తో అనుబంధం ఉందని అందుకే వినూత్న కార్యక్రమాలను విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠ్యాంశాలు, బోధనాశాస్త్రంలో అత్యున్నత ప్రమాణాలతో అందిస్తున్నామని తెలిపారు.

బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం సత్యవరం - పల్లగిరి గట్టుపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ 37వ వార్షిక బ్రహ్మోత్స వాలు బుధవారం రాత్రి నిర్వహించారు. బుధవారం ఆలయ అధ్యక్ష కార్యదర్శులు పబ్బతి నరసింహారావు, కొత్త వేణు మాధవుల పర్యవేక్షణలో అర్చక స్వాములు లక్ష్మీ నరసింహ స్వామి మూలవర్లకు తిరువంజనం, మూలమంత్ర హోమాది క్రతువులు, విశేష అర్చనలు పూజలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో కళ్యాణ వేదికపై శ్రీ దేవి భూదేవి సమేత నారసింహస్వామి దివ్య కళ్యాణం జరిగింది.

బిఎఎస్‌ఎఫ్ రూపొందించిన

ఎఫికాన్ ఆవిష్కరణ

విజయవాడ : స్థానిక విజయవాడ హోటల్ ఫ్రైడ్ మాధవ్‌లో వ్యవసాయ ఉత్పత్తులలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జర్మనీకి చెందిన ప్రముఖ పురుగుమందుల కంపెనీ బిఎఎస్‌ఎఫ్ రూపొందించబడిన 'ఎఫికాన్'ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జింగ్ క్వింగ్ బి-వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ ఆసియా ఫసిఫిక్, గిరిధర్ రానువా బిజినెస్ డైరెక్టర్ బిఎఎస్‌ఎఫ్ ఇండియా లిమిటెడ్ శశి కిరణ్ లింగం-రీజనల్ పోర్టుఫోలియో మేనేజర్ ఇన్‌సెక్టిసైడ్స్, ఆసియా ఫసిఫిక్, ప్రశాంత్ జోషి-హెడ్ మార్కెట్ మేనేజ్‌మెంట్ నీలేష్ రావూల్, పోర్ట్‌ఫోలియో మేనేజర్ రమేష్ బాబు, బిజినెస్ యూనిట్ లీడ్ భార్గవ్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్ నూతి, రాకేష్ కుమార్, బిజినెస్ క్లస్టర్ లీడ్స్ రమేష్, రీజనల్ మేనేజర్ నన్ హేమ్స్, మనోజ్ కుమార్ నూనె, వినయ్ ప్రభాత్ గ్యారంపెల్లి-టెరిటరీ మేనేజర్స్, సాయి దుర్గ ఆగ్రో ఏజెన్సీస్-డిస్ట్రిబ్యూటర్ మాలంపాటి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బిజినెస్ డైరెక్టర్-గిరిధర్ రానువా మాట్లాడుతూ అందరి ఆదరాభిమానాలతో వ్యాపారం ఎంతో అభివృద్ధి గడించిందని చెప్పడం గర్వకారణంగా ఉందన్నారు. మార్కెటింగ్ మేనేజర్-భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత నూతన కీటకనాశణి శ్రేణులో ఎఫికాన్ ఒక అద్భుతమైన కీటకనాశణి అని తెలిపారు. ప్రపంచ సస్య రక్షణ పరిశోధనలో ఎఫికాన్ ఒక నూతన శకాన్ని ప్రారంభిస్తుందని తెలిపారు. బిజినెస్ యూనిట్ లీడ్-రమేష్ బాబు మాట్లాడుతూ మా కంపెనీ ప్రతి సంవత్సరం రీసెర్చ్, డెవలప్మెంట్ కొరకు రూ. 8వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని తెలిపారు. హెడ్ మార్కెట్ మేనేజ్మెంట్-ప్రశాంత్ జోషి మాట్లాడుతూ మా సంస్థ ఈ రోజు విడుదల చేసిన 'ఎఫికాన్' కీటక నాశిని ప్రత్తి, మిరప, వంగ, టమాటో, కీరదోస పంటలను ఆశించు తెల్లదోమ, పచ్చదోమ, పేనుబంక సమస్యల నుంచి పంటను దీర్ఘకాలం రక్షిస్తూ అధిక దిగుబడి సాధించడానికి దోహదపడుతుంది. ఎఫికాన్ పురుగు మందు ఐఆర్ఏసి 36 అనే ప్రత్యేక గ్రూపునకు సంబంధించిన మందు, ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న ఉత్పాదనలన్నింటి కంటే భిన్నమైన చర్యతో కీటకాల నుండి పంటను దీర్ఘకాలం సమర్ధవంతంగా రక్షిస్తుంది. ఈ కార్యక్రమంలో డీలర్లు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సైలెన్సర్ల శబ్దాలతో ప్రజల్లో ఆందోళన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో ముఖ్యంగా మండల కేంద్రం రెడ్డిగూడెం, రంగాపురం గ్రామ పంచాయతీల్లో రాజకీయ పార్టీల ఊరేగింపులు, కార్యక్రమాలు కొంతమంది సినీనటులకు చెందిన వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించేందుకు చేసే వేడుకల శబ్దంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మోటారు బైక్ సైలెన్సర్లు విప్పి గ్రామంలో చక్కర్లు కొడుతూ, ట్రాక్టర్లతో ప్రమాదకరంగా ఫీట్లు చేస్తూ తమకు వ్యతిరేకంగా ఉన్న వీధుల్లో హల్‌చల్ చేస్తూ శాంతి భద్రతల సమస్య సృష్టించేందుకు బీజం వేస్తున్నారు. ముఖ్యంగా సైలెన్సర్లు విప్పి ప్రధాన వీధుల్లో భయంకరమైన రణగొణ ధ్వనులతో కర్ణభేరీలు పగిలేలా చేస్తున్న శబ్దంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దీంతో అనారోగ్యం కారణంగా బాధపడుతున్న వారు గుండెలు చేత్తో పట్టుకుని బిక్కు బిక్కు మంటూ భీతిల్లి పోతున్నారు. ఇంత భయంకరమైన శబ్దంతో ర్యాలీలు చేస్తూ ఉన్నప్పటికీ ఏ అధికారి గానీ, పోలీసులు గానీ ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. దీంతో ఎలాంటి అనుమతులు లేకుండా సైలెన్సర్లు విప్పి పోటాపోటీగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారు ఎక్కువగా తయారవుతున్నారు. కనుక అధికారులు, పోలీసు శాఖ అధికారులు స్పందించి ఎలాంటి ర్యాలీలు, కార్యక్రమాలు చేసేవారైనా శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న యూనిసెఫ్ బృందం సభ్యులు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఢిల్లీ నుంచి వచ్చిన యూనిసెఫ్ వైద్యుల బృందం పరిశీలించింది. కొండపల్లి ఆరోగ్య కేంద్రంలో మురుగునీరు ప్రవాహం, వర్షపు నీరు నిల్వ, నిర్వహణ, బయో వేస్ట్ మెడికల్ మేనేజ్మెంట్ వారి విధానాల్లో లోపాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించింది. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులతో స్వయంగా బందం సభ్యులు మాట్లాడి వివరాలను స్వీకరించారు. కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ రాజేష్, కొండపల్లి ఆరోగ్య కేంద్రం డాక్టర్ పద్మావతి, శిరీష మరియు సిబ్బంది ఉన్నారు.

పుష్పలతకు నోటీసులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఫిబ్రవరి 11వ తారీఖున ప్రముఖ వార్తాపత్రికల్లో ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.పుష్పలతపై వార్తాపత్రికల్లో వచ్చిన ఆరోపణలపై విచారణకు హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి.సుబ్బారావు ఆదేశాలు జారీ చేశారు. ఆరోపణలపై నందిగామ ఉప విద్య శాఖ అధికారి ఇచ్చిన రిపోర్టు మేరకు విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్.రాజేశ్వరి 23 మే 2024న ఇబ్రహీం పట్నం మండల అధికారి కార్యాల యంలో విచారణకు హాజరు కావాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలకు యుటిఎఫ్, ఎస్‌టియు, పిఆర్‌టియు, డిపిఆర్ టియు, ఎపియు ఎస్, ఎపిటిఎఫ్ (257), ఎపిటిఎఫ్ (1938)లకు లేఖలు పంపారు.

లక్ష్మీ నరసింహ కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - వత్సవాయి : మక్కపేట గ్రామ పరిధిలో ఉన్న లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవం బుధవారం నిర్వహించారు చిట్యాల, సింగవరం, చిల్లకల్లు, తిరుమలగిరి, గోపినేనిపాలెం, కన్నె వేడు, చిన్న మోదుగుపల్లి, ఇందుగుపల్లి తదితర గ్రామాలనుండి వచ్చిన యాత్రికులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.